గొడవలు, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ వినోద్‌కుమార్


కమలాపురం : మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ సుధాకర్

డీఎస్పీ వినోద్ కుమార్

పులివెందుల : పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో గొడవలు, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసు వారం స్థానిక అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో అర్బన్ సీఐ శంకర్‌రెడ్డి, రూరల్ సీఐ మద్దిలేటిలతో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లాలో కొన్నిచోట్ల ప్రశాంతంగా, మరికొన్ని చోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. పోలింగుకు ముందు, పోలింగ్ తర్వాత కూడా హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్‌లు కొన్ని కఠినమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా బైండోవర్ అయ్యాక క్రైంకు పాల్పడితే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అంతేకాక జిల్లా బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. జూన్ 4వ తేదీ కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు, టపాసులు కాల్చడం వంటి వాటిని పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. స్థానికేతరులు, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వారిని విచారించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసినా కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లా అండ్ ఆర్డర్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

ఘర్షణలకు దిగవద్దు: డీఎస్పీ సుధాకర్

కమలాపురం : ఎన్నికల కోడ్ జూన్ 6 వరకు అమల్లో ఉందని, కోడ్ ఉన్న సమయంలో ఎవరైన అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నియోజకవర్గ నోడల్ ఆఫీసర్, డీఎస్పీ ఎస్.సుధాకర్ హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఏ రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులు గాని, అనుచరులు గాని ఘర్షణలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కమలాపురం నియోజకవర్గంలో ట్రబుల్స్ చేసే వారికి స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తున్నామని, ఇందులో తారతమ్యం లేకుండా అన్ని పార్టీలకు సంబంధించిన వారు ఉన్నారన్నారు. కమలాపురంలో ఈనెల 13న జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు.

అయితే కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు కూడా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సహకరించాలన్నారు. ఈ ముందస్తు చర్యలు శాంతి భద్రతల నిమిత్తం కొనసాగిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఎలాంటి ఘర్షణలకు దిగవద్దని ఆయన సూచించారు. చిన్న ఘర్షణలకు పాల్పడిన భూతద్దం పెట్టి చూస్తామని, రౌడీషీట్ తెరుస్తామని, గ్రామ బహిష్కరణ సైతం చేపడతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో సీఐలు రామకృష్ణారెడ్డి, శంకర్ నాయక్, ఎస్ఐ హృషికేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన


పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ సంచాలకులు

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని రాగిమానుపల్లె గ్రామంలో పత్తి పంటలను వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి, ఏఓ నాగలక్ష్మిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రం పరిధిలోని పత్తి పంటలను పరిశీలించి రసంపీల్చే పురుగులు, దోమ ఉధృతి ఉండటం గమనించారు. వాటిని నివారించేందుకు రైతులకు ప్రొఫెనోఫాస్ 2 మిల్లీ లీటర్లు ఒక లీటరు ఫిప్రోనిల్ 1.6 మిల్లీ లీటరుకు ఒక లీటరు నీటిని కలిపి పిచికారీ చేయాలన్నారు. రాబోయే రోజుల్లో దోమ ఉధృతి తగ్గించడానికి అధికారులు చెప్పే సూచనలు, సలహాలు పాటించాలన్నారు. అలాగే గులాబి రంగు పురుగుల ఉధృతి తెలుసుకోవడానికి 4 లింగాకర్షిత ఎరలు పంటలకు ఒక అడుగు ఎత్తులో అమర్చుకోవాలన్నారు. అలాగే 30 రోజుల పంటలకు 150 కేజీలు సింగిల్ సూపర్‌ఫాస్పేట్ 35 కేజీలు యూరియా, 10 కేజీలు పొటాష్ ఎరువులు వేసుకోవాలన్నారు. వర్షాలు సకాలంలో వస్తుండటం వల్ల జూన్ 15 నుంచి విత్తనం నాటుకోవడానికి అనువైన సమయమన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి జాతర


అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

ఎర్రగుంట్ల : పోట్లదుర్తి గ్రామంలో పెద్దమ్మ, చిన్నమ్మ అమ్మవారి జాతర మహోత్సవం శనివారం ఘనంగా ప్రారంభమైంది. జాతర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. రాత్రి కథతో పాటు, ఉరేగింపు నిర్వహించారు. అదివారం అమ్మవార్లకు బోనాలు సమర్పణకు గ్రామ పెద్దలు అన్ని ఏర్పాట్లు చేశారు.

జాబ్‌మేళాలో 24 మంది విద్యార్థులు ఎంపిక


విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎర్రగుంట్ల : పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో శనివారం జరిగిన జాబ్‌మేళాలో 24 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ తెలిపారు. వైఎస్సార్ ఈఎసీ కొప్పర్తిలోని ఆల్ డిక్షన్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారు జాబ్‌మేళ నిర్వహించారు. ఇందులో కళాశాల నుంచి 26 మంది విద్యార్థులు, 31 మంది విద్యార్థినులు హాజరయ్యారు. వీరిలో 19 మంది విద్యార్థులు, 5 మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ కె.ప్రహల్లాద్, ఎస్.వంశీకిషోర్, వైస్ ప్రిన్సిపాల్ ఈశ్వరరెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ సీ రామోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన


పూజలందుకుంటున్న వీరబ్రహ్మేంద్ర స్వామి

సింహాద్రిపురం : మండలంలోని అంకాలమ్మగూడూరులో వెలసిన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 20వ ఆరాధన మహోత్సవం ఘనంగా ముగిశాయి. ఈ ఆరాధన పురస్కరించుకుని రెండు రోజులు నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తాళాల భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. ఈ ఆరాధన పురష్కరించుకుని శనివారం రాత్రి సానవల చిన్నమ్మ కథ నాటకం గాలివీడు బృందంచే నిర్వహించారు. నాటకం భక్తులను ఆకట్టుకుంది.

లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కారం


మాట్లాడుతున్న న్యాయమూర్తి

ముద్దనూరు: కేసుల పరిష్కారం కోసం నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ భార్గవి సూచించారు. శనివారం మండలంలోని ఓబుళాపురంలో న్యాయమూర్తి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో మాట్లాడుతూ రాబోయే లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవాలని, చట్టాలు, నేరాలు, కేసులపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు. ఎస్ఐ మైనుద్దీన్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఘనంగా కన్యకాపరమేశ్వరీ జయంతి


కమలాపురంలో ప్రత్యేకంగా అలంకరించిన పల్లకి పై అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు


వేంపల్లెలో నామావలి పఠిస్తున్న మహిళా మండలి సభ్యులు

కమలాపురం : పట్టణంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి జయంతి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శనివారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి వెంకటరమణయ్య, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకి పై అమ్మవారిని పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఊరేగించారు. మహిళా మండలి ఆధ్వర్యంలో కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదములు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సమీప ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులిహోర అన్నదాన ప్రసాదంతో అమ్మవారి రూపాన్ని తీర్చిదిద్దారు. అమ్మవారి రూపాన్ని చూసేందుకు భక్తులు ఆసక్తి చూపారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక మెయిన్ బజార్‌లోని అమ్మవారిశాలలో శనివారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జయంతి మహోత్సవాలు వైభవంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. శనివారం ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ నేతృత్వంలో ఉదయం అభిషేకం అనంతరం మహామంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమార్చన వాసవి సహస్ర నామావలి పఠించారు. అలాగే సాయంత్రం అమ్మవారికి సహస్ర దీపాలంకరణ ఊంజల సేవ నిర్వహించారు. శాశ్వత ఉభయదారుల సౌజన్యంతో అల్పాహారం, అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరికృష్ణ, శ్రీ వాసవి కల్యాణ మండపం అధ్యక్షుడు కామిశెట్టి సతీష్, ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి కల్యాణ మండపం మహిళా మండలి ఆవోపా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మద్దునూరులో..

ముద్దనూరు : స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అమ్మవారిశాలలో భక్తులు శ్రీ కన్యకాపరమేశ్వరికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి సమక్షంలో తులాభారం నిర్వహించారు. ఆలయంలోని విగ్రహ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. శనివారం వైశాఖ మాసం దశమి రోజున అమ్మవారి జన్మదినం పురస్కరించుకుని ఆలయంలో వాసవీ సేవా సమీతి, ఆర్యవైశ సభ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలను నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పురవీధులలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు.


ముద్దనూరులో ప్రత్యేక అలంకరణలో శ్రీ కన్యకాపరమేశ్వరి


జమ్మలమడుగులో అమ్మవారి గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులు